




తెలుగు దిన పత్రిక https://aksharagalam.com

# అక్షరగళం

నిజం..నిర్భయంగా

గ్రేటర్ -హైదరాబాద్

బుధవారం, జులై 08, 2026


# కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చి దిద్దుతున్నాం

- తెలంగాణ అభివృద్ధిలో మహిళలు, పిల్లలదే కీలక పాత్ర
- మహిళల ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పని
- గర్భిణీల నుంచి పిల్లలకు 6 ఏళ్లు వచ్చే వరకు పౌష్టికాహారం
- నాచారంలో బాలామృతం ప్లాంట్ ప్రారంభంలో
- తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




**అక్షర గళం, హైదరాబాద్:** కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చి దిద్దుతున్నాం అని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నాచారంలోని తెలంగాణ ఫుడ్స్ లో బాలామృతం కొత్త ప్లాంట్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని ప్రారంభించారు. అనంతరం ఆయన బాలామృతం ఉత్పత్తి ప్యాకింగ్ ప్రాసెస్‌ను పరిశీలించారు. మంగళవారం తెలంగాణ ఫుడ్స్‌లో బాలమృతం కొత్త ప్లాంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ గర్భిణీలను ఆదుకోవాలని ఆనాడు ఇందిరాగాంధీ మహబూబ్ నగర్ జిల్లాలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంచెలంచెలుగా ఇది ఒక పరిశ్రమగా ఎదిగింది అందుకే ఈరోజు నూతన బాలామృతం ప్లాంట్ ను ప్రారంభించుకున్నాం అన్నారు. ఇందిరా గాంధీ, సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ నుంచి మంత్రి సీతక్క వరకు మహిళలు రాజకీయాల్లో రాణిస్తారని నిరూపించారు. ప్రజా ప్రభుత్వంలో 2 కోట్లకు పైగా మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం తో పాటు ఇందిరమ్మ ఇండ్లను మహిళ పేరుతోనే ఇస్తున్నామన్నారు. 200 యూనిట్ల ఉచిత కరెంటు తో పాటు 3 కోట్ల 28 లక్షల తెలంగాణ బిడ్డలకు ప్రభుత్వం సన్నబియ్యం అందిస్తున్నామని తెలిపారు. పట్టణ ప్రాంతంలో పేదలను ఆదుకునేందుకు లక్ష ఇండ్లు నిర్మించాలని

మిగతా.. 2లో



# జేఎన్‌టీయూహెచ్‌లో భద్రతా వైఫల్యాలు

- ఎస్‌కేఎస్‌ఎస్ సెక్యూరిటీ ఏజెన్సీని తక్షణమే తొలగించాలి
- పీహెచ్‌డీ పరిశోధక విద్యార్థి పితాని సందీప్ గౌడ్

**కూకట్‌పల్లి,జూలై07 (అక్షర గళం):** జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ (జేఎన్‌టీయూహెచ్)లో గత 12 సంవత్సరాలుగా శ్రీ కార్తికేయ సెక్యూరిటీ సర్వీసెస్ భద్రతా సేవలు అందిస్తున్నప్పటికీ, యూనివర్సిటీలో భద్రతా వ్యవస్థ పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని పీహెచ్‌డీ (పరిశోధక) విద్యార్థి పితాని సందీప్ గౌడ్ ఆరోపిస్తూ జెఎన్‌టియుహెచ్ రెక్టర్ దామోదరం గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది.

ఇప్పటికే 20-04-2026, 09-06-2026 తేదీల్లో పలుమార్లు యూనివర్సిటీ అధికారులకు ఫిర్యాదులు, వినతిపత్రాలు సమర్పించినప్పటికీ పరిస్థితిలో ఎలాంటి మార్పు లేదని తెలిపారు. ఇటీవల రాత్రి వేళల్లో యూనివర్సిటీ క్యాంపస్, బాలుర హాస్టళ్ల వద్ద, విధుల్లో ఉన్న సెక్యూరిటీ గార్డులు, సూపర్వైజర్లు విధి నిర్వహణలో ఉండాల్సిన సమయంలో నిద్రపోతున్న దృశ్యాలు, అలాగే హాస్టళ్ల పరిసరాల్లో మద్యం సీసాలు, బీర్ బాటిళ్లు కనిపించడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని పేర్కొన్నారు.

సెక్యూరిటీ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా రాత్రి వేళల్లో విద్యార్థులు క్యాంపస్‌లోకి మద్యం మరియు ఇతర నిషేధిత వస్తువులు తీసుకువస్తున్నారని, దీంతో హాస్టళ్లలో మద్యం సేవించడం, గొడవలు, క్రమశిక్షణా ఉల్లంఘనలు పెరుగుతున్నాయని అన్నారు. గతంలో యూనివర్సిటీ యాజమాన్యం ఆకస్మిక తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకున్నప్పటికీ, సెక్యూరిటీ వ్యవస్థలో మూలపూర్వక మార్పులు చేయకపోతే ఇటువంటి ఘటనలు మళ్లీ మళ్లీ జరుగుతాయని ఆందోళన వ్యక్తం చేశారు.

మిగతా.. 2లో




# అవోపా మేడ్చల్ జిల్లా ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు

**కూకట్‌పల్లి, జూలై 07(అక్షర గలం):** పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన సుమారు 200 మంది విద్యార్థులకు ఆర్యవైశ్య ఆఫీషియల్స్ & ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (అవోపా) మేడ్చల్ జిల్లా కమిటీ అధ్యక్షుడు పెండ్యాల నాగరాజు, ప్రధాన కార్యదర్శి సురేష్, కోశాధికారి సతీష్ ల ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాలు పంపిణీ కార్యక్రమం ఘనంగా కొనసాగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా, కోలేటి దామోదర్, గండే సుధాకర్, కల్వ సుజాత , ఉప్పల వెంకటేష్, ఉప్పల శ్రీనివాస్, ఉప్పల శారద , నిలోఫర్ బాబూరావు, విశిత జ్యువెలర్స్ ఆనంద్, మాజీ కార్పొరేటర్ శ్రీ రావుల శేషగిరిరావు, పవన్ గుప్తా పాల్గొని విద్యార్థులకు పురస్కారాలు అందజేశారు.

అనంతరం అతిథులు మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని కృషి చేయాలని, విద్యతో పాటు మంచి విలువలు, క్రమశిక్షణ, సేవాభావాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. సమాజంలో ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.

ఈ సందర్భంగా అవోపా మేడ్చల్ జిల్లా అధ్యక్షులు పెండ్యాల నాగరాజు మాట్లాడుతూ, ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించడం అవోపా యొక్క ప్రధాన లక్ష్యమని తెలిపారు. గత పది రోజులుగా రాత్రింబవళ్లు శ్రమించి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన మేడ్చల్ జిల్లా కోర్ టీమ్ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు.

.ఈ కార్యక్రమంలో అవోపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మల్లిపెద్ది శంకర్, ప్రధాన కార్యదర్శి పోల శ్రీధర్, ఆర్థిక కార్యదర్శి కందికొండ శ్రీనివాస్, అదనపు ప్రధాన కార్యదర్శి సిరిపురం శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కట్టా రవికుమార్, మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు వందనపు శిల్ప , హైదరాబాద్ జోన్ నాయకులు, వివిధ జిల్లాల నాయకులు, ప్రముఖులు, దాతలు, సభ్యులు, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# ఘనంగా చిరంజీవి నేత్ర జన్మదిన వేడుకలు

**శేరిలింగంపల్లి, జూలై 07(అక్షర గలం):** శివ క్షత్రియ కుల మాజీ రాష్ట్ర అధ్యక్షులు, డాన్స్ మాస్టర్ పాత్రికేయులు ఎస్. జగదీశ్వర్ కూతురు చిరంజీవి నేత్ర జన్మదిన శుభ సందర్భంగా చిరంజీవి నేత్ర జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో బాగంగా పర్యావరణ సంక్షేమానికై కొన్ని మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరు తమ పుట్టిన రోజున ఒక మొక్క నాటి మన జీవిత అయ్యుష్షను పెంచుకోవాలని ఆకాంక్షించారు. శాంతినగర్ లో ఇవాళ ప్రోగ్రాముకి వచ్చిన ప్రతి ఒక్కరికి పర్యావరణ కాలుష్యం దృష్ట్యా అవగాహన కల్పించి కలిపించి ప్రతి ఒక్కరికి పచ్చిదనంపై బాధ్యతను తెలియచేస్తూ ప్రతి ఒక్కరు మొక్కలను నాటుతూ పర్యావరణాన్ని కాపాడుకుందామని ఎస్. జగదీశ్వర్ పిలుపునిచ్చారు. ఈ వేడుకలో కుటుంబసభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోబాలాషులు, ఆత్మీయులు పాల్గొని చిరంజీవి నేత్రకు మనస్ఫూర్తిగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. చిరంజీవి నేత్రకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన వారందరికీ ఎస్. జగదీశ్వర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.?

# ధనలో క్వాలిటీ కోసం టీచర్లకు శిక్షణ

**అక్షర గళం, మేడ్చల్ ప్రతినిధి:** సర్కారు బడుల్లో టీచింగ్ క్వాలిటీ కోసం 'ఇంటిగ్రేటెడ్ టీచర్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ఫర్ క్వాలిటీ లెర్నింగ్ త్రూ ట్రాన్స్ ఫార్మేటివ్ క్లాస్ రూమ్ ప్రాక్టీసెస్' పేరుతో టీచర్లకు మూడు రోజులు శిక్షణ ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖ సమగ్ర శిక్ష నిర్ణయించింది. దీనికి అనుగుణంగా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో ఉపాధ్యాయులందరికీ విడుతల వారీగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణ జిల్లాలోని డీపీఎస్ నాచారం, జెడ్ పి హెచ్ ఎస్ నాగోల్ , జడ్పీహెచ్ఎస్ కూకట్ పల్లి కేంద్రాలలో ఈనెల 9వ తేదీన మొదటి విడత ప్రారంభం కానుందన్నారు. దీంతో జిల్లాలోని2877 మంది ఉపాధ్యాయులు ఈ శిక్షణ కార్యక్రమాలకు జిల్లా, మండల స్థాయిల్లో రెండు విడతలుగా హాజరవుతారన్నారు. అన్ని సబ్జెక్టుల శిక్షణ కార్యక్రమాలు ఈనెల 30వ తేదీన పూర్తవుతాయని తెలిపారు.

# కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చి దిద్దుతున్నాం

మొదటిపేజీ తరువాయి..

లక్ష్యంగా నిర్ణయించుకున్నామన్నారు. వెయ్యి బస్సులకు మహిళలను యజమానులను చేశామని అన్నారు. వెయ్యి మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేసే ప్రాజెక్టును మహిళలకు అప్పగించా మన్నారు. 2034 లోగా కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయడమే నా లక్ష్యం అని స్పష్టం చేశారు. ఆ దిశగా చర్యలు చేపడుతూ ముందుకు వెళుతున్నామని ముఖ్యమంత్రి తెలిపారు.

ఆడబిడ్డలను ఆర్థికంగా నిలబెట్టడమే కాదు. గర్భిణీ ఆడబిడ్డలకు పౌష్టిక ఆహారం అందించాలనే బాలామృతం కొత్త ప్లాంటు ప్రారంభించు కున్నామని తెలిపారు. అభివృద్ధి చెందిన ఆరోగ్య తెలంగాణ ఏర్పాటు చేయాలనే ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టామన్నారు. పేదల బిడ్డలు ఆకలితో ఉండకూడదనే ప్రభుత్వ పాఠశాలల్లో బ్రేక్ ఫాస్ట్ స్కీం ను తీసుకొచ్చామని తెలిపారు.

విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులకు బ్రేక్ ఫాస్ట్, లంచ్ స్కీం మొదలు పెట్టా మన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిచడమే లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. ఇది మేం ఖర్చుగా భావించడం లేదని, విద్యార్థుల ఆరోగ్యం, చదువు పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు.



ఓటు బ్యాంకు పథకాలు కాదు.. విద్యార్థుల భవిష్యత్ బాగు కోసమే ప్రభుత్వం పని చేస్తుందన్నారు. రాజకీయాలకి అతీతంగా ఉప్పల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క, సలహాదారు హర్కర వేణుగోపాల్, ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి, ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, బల్మూర్ వెంకట్, తెలంగాణ ఫుడ్స్ చైర్మన్ ఫహీమ్, టీఎస్ఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# జేఎన్‌టీయూహెచ్‌లో భద్రతా వైఫల్యాలు

మొదటిపేజీ తరువాయి..

- శ్రీ కార్తికేయ సెక్యూరిటీ సర్వీసెస్ పనితీరుపై ఉన్నతస్థాయి విచారణ నిర్వహించాలని,
- ప్రస్తుతం అమలులో ఉన్న ఒప్పందం, టెండర్, పొడిగింపులు నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయా అనే విషయాన్ని పరిశీలించాలని,
- విధుల్లో నిర్లక్ష్యం వహించిన సెక్యూరిటీ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని,
- జేఎన్‌టీయూహెచ్ ప్రధాన క్యాంపస్‌తో పాటు అన్ని రాజ్యాంగ కళాశాలల్లో కొత్త సెక్యూరిటీ ఏజెన్సీని పారదర్శక టెండర్ విధానంలో నియమించాలని,
- రాత్రి వేళల్లో భద్రతను మరింత కట్టుదిట్టం చేసి ఆకస్మిక తనిఖీలు పెంచాలని, విద్యార్థులు, సిబ్బంది భద్రతకు ప్రాధాన్యతనిస్తూ సమర్థవంత మైన భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ విషయమై యూనివర్సిటీ రెక్టర్‌కి మరోసారి సమగ్ర వినతిపత్రాన్ని సమర్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌డీ పరిశోధక విద్యార్థి చల్లా రామకృష్ణ రెడ్డి, బీటెక్ విద్యార్థులు జయరామ్ నాయక్, రామ్, పాల్సన్, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.